ANDHRA JYOTI, VIJAYAWADA Regd: No. HVJ 37

ఆంధ్రజ్యోతి
సచిత్ర వారపత్రిక

★

మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేపసాధనం
వారం వారం తప్పక చదవండి.

వెల: 60 పైసలు

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 15
సంచిక 295

విజయవాడ, ఏప్రిల్ 30, 1975 బుధవారం

6 పేజీలు
25 పైసలు

★★★ Telephones: 74212, 74343

121871

11వ రోజుగా మహారాష్ట్ర ఉద్యోగుల సమ్మె

బొంబాయి, ఏప్రిల్ 29 — రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా పరిషత్‌లలో పని చేస్తున్న 4.8 లక్షల మంది మహారాష్ట్ర ఉద్యోగుల సమ్మె నేడు 11వ రోజుకు ప్రవేశించింది.

సెక్రటేరియెట్, నగర, జిల్లా కార్యాలయాలలో పని స్తంభించి పోయివున్నది.

నిన్న నాయంత్రం ఉద్యోగుల ప్రతినిధులతో చర్చలు జరిపిన ముఖ్యమంత్రి శ్రీ ఎస్.బి. చవాన్ ఇటు తిరిగి వారితో చర్చలు జరుపుతారు.

కేంద్ర ఉద్యోగులతో సమానంగా కరువుభత్యం చెల్లించాలని ఉద్యోగులు కోరుతున్నారు.

వియత్నాంలో 30 సంవత్సరాల వాషింగ్టన్ సైనిక జోక్యానికి స్వస్తి

సైగాన్‌నుంచి అమెరికన్‌లతొలగింపుప్రారంభం: రాజధాని శివార్లపై విమోచనదళాల దాడులు

సైగాన్, ఏప్రిల్ 29— ఒక వైపున కార్యాలయం సిబ్బంది భారత కాలమానం ప్రకారం సేలం రాత్రి కాల్పులు, ప్రకారం రేపు ఉదయం 9.30 గంటలకు దేశం విడిచి వెళ్ళాలని ప్రధాని పువాన్ మాన్ ఆదేశించారు.

మరొకవైపున కోపోద్రిక్తులైన వియత్నాం పౌరులు రైఫిళ్ళతో కాల్పులు జరుపుతుండగా సైగాన్‌నుంచి అమెరికన్‌లను తరలించడంతో దక్షిణ వియత్నాంలో 30 సంవత్సరాలుగా వున్న అమెరికా సైనిక జోక్యానికి వేడితో స్వస్తి చెప్పడం జరిగింది.

విమానాశ్రయానికి బస్సులో అమెరికన్‌లను తీసుకొని వెడుతుండగా ఆగ్రహోదేశపడిన కొంతమంది వియత్నాం పౌరులు ఆ బస్సుపై కాల్పులు జరిపారు.

అమెరికన్‌లను విమానాశ్రయంలోకి తీసుకొని వెళుతుండగా అక్కడ ఒక జీపులో వున్న దక్షిణ వియత్నాం పౌరులు "మేముకూడా వస్తాము"అని కేకలు వేశారు.

అమెరికన్‌లను టాన్ సన్ హట్ వైమానిక స్థావరం నుంచి హెలికాప్టర్లలో పనుల్చివరిలోని నౌకలకు తీసుకెళ్ళడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

అమెరికా దౌత్య కార్యాలయానికి చెందిన 500 మందికోసమే, దాదాపు వెయ్యిమంది అమెరికన్‌లు స్వదేశం వెళ్ళిపోతున్నారు.

అమెరికన్‌లకు సైగాన్ ఆదేశం

సైగాన్, ఏప్రిల్ 29— సైగాన్‌లోని అమెరికన్ ఉద్యోగులందరూ 24 గంటలలోపు నగరం విడిచి వెళ్ళాలని దక్షిణ వియత్నాం ప్రెసిడెంట్ డువాంగ్‌వాన్ "బిగ్"మిన్ నేడు తమ తుది ఆజ్ఞలు జారీచేశారు.

అమెరికా సైనికోద్యోగులు, దౌత్య ఉద్యోగులు వైగాన్ రేడియో ప్రసారం చేసింది. దక్షిణ వియత్నాం విప్లవ ప్రభుత్వంలో సంప్రతింపులు జరపడానికే ఈ ఉత్తర్వులు జారీచేసినట్టు తెలుస్తున్నది.

అమెరికా దౌత్య కార్యాలయం సిబ్బంది తరలింపు

అధికార ప్రకటన వెలువడక పూర్వమే అమెరికా దౌత్య కార్యాలయం తన సిబ్బందిని తరలించడం ప్రారంభించింది. శాంతి సంప్రతింపులు జరిపేటప్పుడు మాత్రం సిబ్బందిని ఉంచడానికి అనుమతించేది లేనిది తెలియాల్సి వుంది. అయితే సంప్రతింపులు మాత్రం త్వరలో ప్రారంభం కావడం తథ్యమని భావిస్తున్నారు.

సైగాన్ శివార్లలో విమోచనదళాలదాడి

ఎమోకన్ ధాలు ఎటి తలవాటు దూరమున సైగాన్ శివార్లపై దాడిచేశాయి. మూడు గ్రామాలనుకూడా విమోచన దళాలు కైవసం చేసుకొన్నాయి. వైమానిక స్థావరంపైన, విమానాశ్రయంపైనుకూడా విమోచనదళాలు రాకెట్లతో పెద్ద ఎత్తున దాడి చేశాయి.

టాన్ సన్ హట్ వైమానిక స్థావరానికి కిలోమీటర్ల దూరంలో వున్న హాక్‌మన్ జిల్లాలోని మూడు గ్రామాలను గెరిల్లాలు ఆక్రమించుకున్నట్లు సైనికవర్గాలవారు చెప్పారు.

సైనికాధికారులతో అమెరికా రాయబారి చర్చలు

టాన్ సన్ హట్ వెలుపల గల సైనిక ప్రధాన కార్యాలయంలో సైనికాధికారులతో అమెరికా రాయబారి గ్రాహం మార్టిన్ నేడు చర్చలు జరిపారు.

యూనివర్శిటీ ఆవరణలో అక్రమ పరిశ్రమలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 29— యూనివర్శిటీ సిబ్బంది ప్రోత్సాహంతో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆవరణలో అనుమతిలేని పరిశ్రమలు చెలిసినట్టు నేడిక్కడ తెలియవచ్చింది.

సిబ్బంది క్వార్టర్స్‌నుంచి విద్యుత్‌ను అక్రమంగా ఈ పరిశ్రమలకు వినియోగించుకున్నట్లు కూడా తెలియవచ్చింది.

ఈ పిర్యాదు అందగానే స్థానిక క్వార్టర్స్‌కు విద్యుత్ కనెక్షను తీసివేయవలసిందని, అక్రమ వినియోగం జరగకుండా నిరోధించడానికి క్వార్టర్ క్వార్టర్‌కు వేర్వేరు కనెక్షన్లు ఇవ్వవలసిందని యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ జగన్ మోహన్‌రెడ్డి విద్యుత్ బోర్డును కోరారు.

యూనివర్శిటీకి చెందిన నాలుగైదు వందల ఎకరాల స్థలాన్ని పెక్కుమంది ఆక్రమించుకొనివున్నట్లు తెలుస్తున్నది.

కొందరు భూమి కొనివున్నట్లు వాదిస్తున్నారు. అధికారుల అనుమతిలేకుండా లేఔట్ గుడిసెలను కట్టుకొన్నారు. ఇందువల్ల యూనివర్శిటీ ఆవరణ రెండువేల ఎకరాలు వుండగా 1500 ఎకరాలకు తగ్గిపోయిందని అంచనా.

ఉస్మానియాలో స్వేచ్ఛగా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 29— జూనియర్ గృహం నిర్వహించినందుకు కోర్టుచే శిక్షింపబడిన హిందీ లెక్చరర్ పి.సి. జైన్‌కు ఉస్మానియా పరీక్షల విభాగం కంట్రోలర్ నేడొక నోటీసు జారీచేసి, అతనివద్దవున్న పరీక్ష విభాగం రబ్బరు స్టాంపులను తక్షణం వాపసుచేయాలని హెచ్చరించాడు.

జూదగృహం నడుస్తున్న జైన్ ఇంటిపై పోలీసులు దాడి చేసినప్పుడు పరీక్ష విభాగం రబ్బరు స్టాంపులు పరీక్ష విభాగం అధనపు కంట్రోలర్ పంతకంతో కూడిన రబ్బరు స్టాంపు దొరికాయి

ఉస్మానియా విశ్వవిద్యాలయం జైన్‌ను ఇంతకుముందే సస్పెండ్ చేసింది విశ్వవిద్యాలయం నుంచి ఈ రబ్బరు స్టాంపులపు అయన దొంగిలించాడని పేర్కొనబడింది.

డిగ్రీల అమ్మకం

ఈరోగా, విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సులకు సంబంధించిన డిగ్రీ సర్టిఫికెట్లు ధారాళంగా సంతకాలు చేసి ఉదంతాలు మరికొన్ని వెలుగులో కిరావడంతో మాజీ న్యాయమూర్తి శ్రీ పార్థసారథి కమిషన్ విచారణను 1972-73 సంవత్సరానికి కూడా పరిధిపరిచేయాలని అధికారులు యోచిస్తున్నారు. 1973-74 వ్యవహారాలు విచారించేందుకు ఈ కమిషన్‌ను నియమించారు.

సర్టిఫికెట్లు అమ్మినవారు, వాటి నిష్పక్షపాతనవారు, వారికి డిగ్రీలుగా వ్యవహరించినవారు అనేకమంది పేర్లు, చిరునామాలు యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ జగన్మోహనరెడ్డి సంపాదించగలిగారని, క్రమంగా వారి మూసుగులు తొలగించబడుతాయని తెలిసింది.

పరీక్ష విభాగం చాలా అవ్యవస్థంగా వున్నదని, కొందరు విద్యార్థులు చాకులతో దెబ్బలించి మార్కులు వేయించుకుంటున్నారన్న అభిప్రాయాలలోయదార్థం లేకపోలేదని వైస్ ఛాన్సలర్ శ్రీ జగన్ మోహన్ రెడ్డి అంగీకరించారు. తమ కాని, మందివిగావున్న సమాధాన పత్రాలపై కొందరు రౌడీలు తమ పేర్లు, రోల్ నెంబర్లు వేయించుకొని ఉత్తీర్ణులు అవగా, దాగా చదువుకున్నవారు పెయిల్ అయ్యారు.

ఒకరి పేరుతో పరీక్షలు రాసిన కొందరు వ్యక్తులు హాలు టికెట్‌పై కూడా తమ ఫొటోలు ఎంతే పద్ధంగా చర్యలు గైకొనకపోవడం వల్ల ఆ సర్టిఫికెట్లు ఉద్యోగాలిచ్చి, మోసంచేసినవారిని పట్టుకొనడం దుర్లభమై పోయింది. అందువల్ల ఇప్పుడు హాలు టికెట్‌పై ఫొటో అతికించడమేకాక, అదే ఫొటో సర్టిఫికెట్‌పైకూడా అతికించాలని, అప్పుడు మోసం చేసేవారి అటకట్టగలదని విశ్వవిద్యాలయం నిర్ణయించింది.

అమెరికన్‌లతో తొలగింపుప్రారంభం

డిగ్రీల అమ్మకం

ఇంజనీరింగ్ పరీక్షలో అక్రమాలు విరోధించలేక పోయామని అంగీకరించిన నలుగురు శాఖాధికారులను వారిబాధ్యతలనుంచి తీసివేసి చేశారు.

హాస్టల్లో వివాహం

వియత్నామీకి విరుద్ధంగా హాస్టల్లోనే ఒక వివాహంచేసి అధికారం దుర్వినియోగంచేశారన్న ఆరోపణపై హాస్టల్ చీఫ్ శ్రీ వి. టి. వెంకటాచారిని బాధ్యతల నుంచి తొలగించారు.

క్రమశిక్షణా రాహిత్యానికి పాల్పడిన ఇంజనీరింగ్ శాఖ కాంట్రాక్టర్ అధిపతి పి. వి. హనుమాన్లు అంతకు ముందే పదవి నుంచి తొలగించబడ్డారు.

అనేకమంది అధ్యాపకులు, శాఖాధిపతులు తమ ఇష్టానుసారం పనులు, సమావేశాలు, గొడవల పేరుతో దేశంలోని వివిధ ప్రాంతాలకు, విదేశాలకు, తరచు విశ్వవిద్యాలయానికి విరోధించేందుకు, తమ అనుమతి లేకుండా ఎవరూ విశ్వవిద్యాలయం వదిలి వెళ్ళే వీలులేదని వైస్ ఛాన్సలర్ ఉత్తర్వులు జారీ చేశారు.

కాము సంవత్సరంలో విద్యార్థులకు దోపిడిని పాఠ్యాంశాల సారాంశాలు సుమారు 20 అంతకు ఎక్కువ అంగాలతో క్లుప్తంగావ్రాసి తమకు ఇవ్వాలని విద్యార్థులు కాము ఎదుటి తుదివిన కోర్కెను చివరి క్షణంలో పరీక్షలకు ముందు జ్ఞాపకం చేసుకునేందుకు వీటిని సంతరం జరుగుతుందని వైస్.ఛాన్సలర్ అధ్యాపకులందరినీ ఆదేశించారు.

ఈ ఏర్పాటును కొందరు దుర్బుద్ధితో వక్రంగా చిత్రించడాన్ని వైస్‌ఛాన్సలర్ ఖండించారు.

వాఖ్యాంశాల పొరాంశం క్లుప్తంగా తుదిందివిద్యార్థులకు అందించాలనికాము సంకల్పిస్తే, కాము వారికి ప్రశ్నలు, సమాధానాలు ఇస్తున్నట్లు కొందరు ప్రచారంచేశారని వైస్ ఛాన్సలర్ అన్నారు.

అయితే, విద్యార్థులు ప్రశ్నలు ఎన్నికలు చేసుకొనడంలో నిలకడ్యం, కల్పించేందుకు ఇవ్వటంకంటే ఎక్కువ ప్రశ్నలు అడిగి, కొన్నింటికి మాత్రమే సమాధానాలు ప్రాయాలనే పద్ధతి ప్రవేశపెట్టినట్టు ఆయన వివరించారు.

విద్యార్థులు కోరితే వారికి ప్రత్యేక బోధన ఏర్పాటుచేసేందుకు, పరిశ్రమణ తరగతులు ఏర్పాటు చేసేందుకు కాము సిద్ధంగా వున్నామని, నైతిక విలువలు పెంపొందించేందుకు ఈ సహాయం అయినా చేయాలనుకుంటే వైస్ ఛాన్సలర్ శ్రీ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నట్టు విలేకరులతో చెప్పారు.

లంచం తీసికొన్నందుకు ఒంగోలు డి.ఎం.ఓ. అరెస్టు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, ఏప్రిల్ 29— ఎ. ఎస్. ఎం. ఆర్. పోస్టుకు అప్పాయింట్‌మెంట్ ఇవ్వడానికి తుమారి వి. లక్ష్మీదేవి నుంచి 400 రూపాయలు లంచం అడిగి తీసుకున్నందుకు ప్రకాశజిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారిణి శ్రీమతి ది సరస్వతిని అవినీతి నిరోధక శాఖ అధికారులు వలపన్ని పట్టుకుని అరెస్టు చేశారు.

నెల్లూరు అవినీతి నిరోధక శాఖ డి. ఎస్. పి. శ్రీ పి. వి. ఎ. సత్యనారాయణ ఆధ్వర్యంలో ఒంగోలు ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. శ్రీరామరెడ్డి, నెల్లూరు ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ. నరసింహారెడ్డి ఆమెను అరెస్టు చేసి, లంచం సొమ్ము, ఎ.ఎస్.ఎం.ఆర్. అప్పాయింట్‌మెంట్ ఆర్డర్‌ను స్వాధీనం చేసుకున్నారు. నరసింహ రావుయిల వ్యక్తి గత హామీపై శ్రీమతి వి. సరస్వతిని విడుదల చేశారు.

తుమారి లక్ష్మీదేవి విలేజ్ హెల్త్ విజిటరుగా శిక్షణపొంది, ఖాళీలేక ఎ ఎస్. ఎం. ఆర్. పోస్టుకోసం నెలవలమీద గత్యంతరం కొరకు ఇంటర్వ్యూకు వెళ్ళి, ఇంటర్వ్యూ అయిన తరువాత ఆమెకు ఉద్యోగం ఇవ్వడానికి లంచం అడిగారని, ఇప్పుడు ఇవ్వకపోతే ఉద్యోగం రాదని బెదిరించారని, ఆమె ఫిర్యాదు చేసినట్టు తెలుస్తున్నది.

ఓకంతేరు

"ఓకారి భాగ్యలక్ష్మి ద్రాగుంటూరులో"

"అయితే ఓ నాలుగు టిక్కెట్లు కొనుక్కొని, ఓ ఖాళీ సూటుకేసు పట్టుకుని ఆరోజు గుంటూరు పోదాం, దగ్గరేగా!"

అగ్నేయాసియాలో సుస్థిరశాంతికి పాకిస్తాన్ కృషి

ప్రధాని ఇందిరా గాంధికి జుల్ఫీ. ఎ. భుట్టో లేఖ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29— శాంతియుత సహజీవన సూత్రాల ప్రాతిపదికపై అగ్నేయాసియాలో న్యాయమైన, సుస్థిర శాంతిస్థాపనకు పాకిస్తాన్ కృషిచేయగలదని ప్రధాని భుట్టో చెప్పినట్టు పాకిస్తాన్ రేడియో పేర్కొనడం జరిగింది.

పాకిస్తాన్‌కు ఆయుధ సరఫరాపై అమెరికా నిషేధాన్ని తొలగించడం అనుచితమని పేర్కొంటు ప్రధాని ఇందిరాగాంధి పంపిన వర్తమానానికి సమాధానంలో శ్రీ భుట్టో పై విధంగా చెప్పారు.

రక్షణ శక్తిని శాంతింపజేసుకొనడానికాము అయుధాలను కొనుగోలు చేస్తున్నామని, ఈ ప్రాంతంలో శాంతికి ఇది అవసరమని భుట్టో చెప్పారు.

కాశ్మీర్ సమస్యను సిమ్లా ఒప్పందం పరిధిలో చర్చించాలని కూడా పాకిస్తాన్ ప్రధాని కోరినట్టు ఆరేడియోపేర్కొనింది.

దేశంలో తిరిగి స్మగ్లింగ్

—రాజ్యసభలో మంత్రి ఒప్పుకోలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29— స్మగ్లింగ్ కార్యకలాపాలు తిరిగి చురుకుగా సాగుతున్నాయన్న పత్రికా వార్తలను కేంద్ర ఆర్థిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ ప్రణాబ్ ముఖర్జీ నేడు ధృవీకరించారు.

రాజ్యసభలో ఆయన ఒక లిఖితపూర్వక సమాధానమిస్తూ, స్మగ్లర్లు తమ చర్యలను పునరుద్ధరించినట్టు ఇంటెలిజెన్స్ రిపోర్టుల బట్టి తెలుస్తున్నదని పేర్కొన్నారు.

అయితే స్మగ్లర్లు, విదేశమారక ద్రవ్యం ముఠాల అరెస్టులు, ప్రభుత్వం తీసుకున్న ఇతర చర్యలవల్ల స్మగ్లింగ్ గణనీయంగా తగ్గిందని, దొంగ వస్తువుల పెద్ద సంఖ్యలో బహిరంగంగా ప్రదర్శించడం, అమ్మకాలు కూడా తగ్గాయని ఆయన తెలిపారు.

పరిస్థితి గమనిస్తున్నామని, తగిన చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు.

రూబుల్—రూపాయి మారకంపైతగిన పరిష్కారం

త్వరలో జరుగనున్న చర్చలలో, రూబుల్-రూపాయి మారకం పెరగడం వల్ల ఇండియా-సోవియెట్ యూనియన్‌లు పంతృప్తికర పైపరిష్కారానికి రావడం జరుగుతుందని శ్రీ ముఖర్జీ తెలిపారు.

విదేశీ మార్కెట్‌లలో హుండీ

విదేశ మార్కెట్‌లలో హుండీ ప్రభావం ఇండియా ఎగుమతి చేస్తున్న టివీసీలు, జాకెట్లు, వస్త్రాలు, ఆభరణాలవంటి కొన్ని వస్తువులపై ప్రత్యక్షంగానో, పరోక్షంగానో పుట్టుందని వాణిజ్య మంత్రి శ్రీ డి. పి. భట్టాచార్య నేడు రాజ్యసభలో చెప్పారు.

యూరప్ ఉమ్మడిమార్కెట్‌కు ఇండియా విజ్ఞప్తి

ఇండియా, ఎదుర్కొంటున్న వాణిజ్య సమస్యలపట్ల ఫిర్యాదుకలదైన, సహకారమైన వైఖరిని అవలంబించవలసిందిగా ప్రభుత్వం, యూరప్ ఉమ్మడి మార్కెట్‌కు విజ్ఞప్తిచేసినట్టు శ్రీ భట్టాచార్య నేడు రాజ్యసభలో తెలియ జేశారు.

శ్రీ మురార్జీ దేశాయితో జె.పి. చర్చల వైఫల్యం

గుజరాత్ ఎన్నికలలో జనతాఫ్రంట్ అభ్యర్థుల ఉమ్మడి చిహ్నం సమస్యపై విభేదాలు

అహమ్మదాబాద్, ఏప్రిల్ 29— గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలలో కమ్యూనిస్టేతర ప్రతిపక్షాల ఫ్రంట్ ఒకే ఎన్నికలచిహ్నంపై పోటీ చేసే విషయంపై జరిగిన ప్రధాన నాయకుడు శ్రీ మురార్జీ దేశాయ్‌తో సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ జరిపిన చర్చలు విఫలమైనవి.

గుజరాత్ లోక సంఘర్ష సమితి కార్యక్రమాన్ని పురస్కరించుకొని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ పోటీ ఉదయం "టాన్ హాల్"లో శ్రీ మురార్జీ దేశాయ్‌తో 75 నిమిషాలపాటు చర్చలు జరిపారు.

జనతా ఫ్రంట్ పార్టీలన్నీ ఒకే ఎన్నికల చిహ్నంతో పోటీ చేయడానికి అంగీకరించవలసిందిగా శ్రీ దేశాయ్‌ని శ్రీ జయప్రకాశ్ కోరారు. అయితే శ్రీ దేశాయ్ అందుకు అంగీకరించలేదు.

ఎన్నికల చిహ్నం విషయంపై శ్రీ దేశాయ్‌తో చర్చలు జరపవలసిందిగా కోరారు కాని, దానిపై ఆయనను పత్తిడి చేయవలదని సంఘర్ష సమితి సభ్యులు కొంతమంది శ్రీ జయప్రకాశ్‌కు సలహా ఇచ్చారు.

శ్రీ జయప్రకాశ్ ఇక్కడనుంచి రాగానే ఆయనను శ్రీ ఉమాశంకర్ జోషి ప్రభృతులు కలుసుకొన్నారు.

జనతా ఫ్రంట్ అభ్యర్థులు ఒకే ఎన్నికల చిహ్నంపై పోటీ చేయవలసిన అవసరతను గురించి శ్రీ దేశాయ్‌తో తాముతలెత్తిన జరిపిన చర్చలను వారు శ్రీ జయప్రకాశ్‌కు వివరించారు.

ఎన్నికల చిహ్నంపై మురార్జీ, జోషీల పరస్పర విమర్శలు

అహమ్మదాబాద్, ఏప్రిల్ 29— గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలలో ప్రతిపక్షాలు ఒకే ఎన్నికల చిహ్నంపై పోటీచేసే సమస్య లేదని ప్రతిపక్షాల "జనతా ఫ్రంట్" నాయకులు శ్రీ మురార్జీ దేశాయ్ నిన్నప్రకటించగా, ఈ సమస్యపై ఇంకా చర్చలు జరగవలసి వున్నదని, శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌తో తాము చర్చలు జరపగలనని గుజరాత్ లోక్ సంఘర్ష సమితి సభ్యుడు శ్రీ ఉమాశంకర్ జోషి పేర్కొన్నారు.

శ్రీ దేశాయ్‌తో చర్చలు జరిపిన లోక్ సంఘర్ష సమితి ఉపసంఘం సభ్యుడు కూడా అయిన శ్రీ జోషి నిన్న ఇక్కడి మాట్లాడుతూ ఎన్నికలలో ప్రతిపక్షాలకు శ్రీదేశాయ్ నాయకత్వం వహిస్తే జనతా ఫ్రంట్ విజయావకాశాలు దమ్ము కాలవని అన్నారు.

శ్రీ దేశాయ్ నిన్న ఒక పత్రికా గోష్ఠిలో "ఒకే ఎన్నికల చిహ్నం" లో పోటీ చేయాలన్న సూచనకు తాను ఎందుకు విరాకరించినదీ దెప్పారు.

"ఒకే ఎన్నికల చిహ్నంతో పోటీచేస్తే జనతా ఫ్రంట్ అభ్యర్థుల విజయావకాశాలు మెరుగుపడగలవని సమితి నాకు విశ్వాసం కలిగించిన పక్షంలో అందుకు నేను అంగీకరించి వుండేవాడిని. వారితో జరిపిన చర్చలలో నాకు అట్టి అవకాశాలు కానరాలేదు" అని శ్రీ దేశాయ్ అన్నారు.

అయితే శ్రీ దేశాయ్ వాదనలో శ్రీ ఉమాశంకర్ జోషి ఏకీభవించలేదు. జనతా ఫ్రంట్ అభ్యర్థులు ఒకే ఎన్నికల చిహ్నంతో పోటీ చేసిన పక్షంలో దానివల్ల ప్రజలలో మరింత విశ్వాసం నెలకొనగలదని ఆయన వాదించారు.

జనతా ఫ్రంట్ ఏర్పాటుకు శ్రీ దేశాయ్ తీవ్రవ్యతిరేకత శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఆమ్మదాబాద్ వచ్చినప్పుడు ఆయన అగి చూడవలసిందని శ్రీ జోషి వ్యాఖ్యానించారు.

జనతా ఫ్రంట్‌లో ఏ రాజకీయ పక్షానికి ఎట్టి కొటా ఇవ్వరాదన్న దేశాయ్ సూచనకు జనసంఘ్, టి.ఎల్.డి. సోషలిస్టు పార్టీలనుంచి మాత్రమేగాక సంస్థా కాంగ్రెసునుంచికూడా ప్రతిపక్షం రాగలదని అనుకుంటున్నారు. 182 మంది సభ్యులగల అసెంబ్లీలో తమకు కనీసం 140 స్థానాలు కేటాయించాలని సంస్థా కాంగ్రెసు కోరుతున్నది.

ఇంతకు పూర్వం తాము నూరు స్థానాలు కేటాయించవలసిందిగా కోరిన జనసంఘ్ ఇప్పుడు 30 స్థానాలతోనే సంతృప్తి చెందవచ్చు.

మే ఒకటినుంచి సిమెంట్ వాడకంపై ఆంక్షల రద్దు

లోకసభలో మంత్రి శ్రీ పాయ్ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29— భవన నిర్మాణాలకు సిమెంట్ వాడకంపై కడచిన సంవత్సరం విధించిన ఆంక్షలను మే ఒకటవ తేదీనుంచి తొలగిస్తున్నట్లు పరిశ్రమల మంత్రి శ్రీ టి ఎ పాయ్ నేడు లోకసభలో ప్రకటించారు.

ఈ ఆంక్షలు అగ్రవరకు కొనసాగవలసివుంటుంది.

సిమెంట్ దొడకతున్నందువల్ల పరిస్థితి మెరుగైనందున ఉక్కులాంటి సరుకులను ఇబ్బంది తొలగిన దృష్ట్యా ఈ ఆంక్షలను రద్దుచేశారు.

ఆంక్షలవల్ల నిర్మాణ కార్యక్రమాలలో హుండ్యం ఏర్పడిందని ఫలితంగా అసంతృప్తికరంగా విడుదోగులు పెరిగారని కూడా ఆయన అన్నారు.

ప్రభుత్వం నిర్ణయంవల్ల సాధారణ పరిస్థితి ఏర్పడగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

సిమెంటును జాగ్రత్తగా వాడాలని, పెద్ద భవనాలు ఎక్కువగా నిర్మించాలని కూడా శ్రీ పాయ్ సూచించారు.

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ నివేదిక

రహస్యంగా పుంపడానికి లోకసభలో ప్రతిపక్షాల యత్నం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29— సూక్ష్మతీర్మానాన్ని తిరస్కరించడం ద్వారా పబ్లిక్ అకౌంట్స్ కమిటీ నివేదిక రహస్యంగా పుంచేందుకు ప్రతిపక్షాలు నేడు లోకసభలో ప్రయత్నించాయి. కొన్నుల దిగుమతికి సంబంధించి కమిటీ నివేదికపై రాజ్యసభలో చర్చిస్తున్న వాణ్యాల సమస్య ఇది. ఈ నివేదికను ఇటీవల లోకసభ ముందు ఉంచారు.

ప్రతిపక్షాలు, కాంగ్రెస్ సభ్యుల వాదనలు విన్న తర్వాత స్పీకర్ శ్రీ ఢిల్లాన్ తన నిర్ణయాన్ని వాయిదా వేశారు. ఈ సమస్యపై జ్ఞాపకంగా పరిశీలన జరిపిన అనంతరం తీర్పు ఇస్తానని ఆయన అన్నారు.

ప్రతిపక్షాలు, కాంగ్రెస్ సభ్యుల వాదనలు విన్న తర్వాత స్పీకర్ శ్రీ ఢిల్లాన్ తన నిర్ణయాన్ని వాయిదా వేశారు. ఈ సమస్యపై జ్ఞాపకంగా పరిశీలన జరిపిన అనంతరం తీర్పు ఇస్తానని ఆయన అన్నారు.

ఎన్నికల ఖర్చు పరిమితి హెచ్చింపు సమస్య

ప్రతిపక్షాలతో చర్చల తర్వాత పరిశీలన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29— ఎన్నికల ఖర్చుపరిమితి హెచ్చించే సమస్యను ప్రభుత్వం ప్రతిపక్షాలతో చర్చించిన అనంతరం పరిశీలిస్తుందని వ్యవసాయశాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే నేడు లోకసభలో తెలియజేశారు.

శ్రీ స్వర్ణసింగ్ నోటి ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ, అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని తిరిగి చెల్లించే విషయం కూడా పరిశీలనలో వుందని చెప్పారు.

ఎన్నికల తప్పుడు పనులను చేసేందుకు నియమించిన జాయింట్ కమిటీ సిఫారసుల ప్రాతిపదికపై గల 1973 ప్రజాప్రతినిధుల చట్టం సవరణ ముందు పెండింగ్‌లో వుందని తొలుత న్యాయశాఖ సహాయమంత్రి శ్రీమతి పరోజినీ మహిషి గుర్తుకు తెచ్చారు.

ఎన్నికల తప్పుడు పనులను చేసేందుకు నియమించిన జాయింట్ కమిటీ సిఫారసుల ప్రాతిపదికపై గల 1973 ప్రజాప్రతినిధుల చట్టం సవరణ ముందు పెండింగ్‌లో వుందని తొలుత న్యాయశాఖ సహాయమంత్రి శ్రీమతి పరోజినీ మహిషి గుర్తుకు తెచ్చారు.

రాజకీయ ప్రయోజనాలకై ఉన్నత పదవుల వినియోగం

రాయ్‌బరేలి కేసులో శ్రీ శాంతిభూషణ్ వాదన

అలహాబాద్, ఏప్రిల్ 29— తన రాజకీయ ప్రయోజనాలకోసం ప్రభుత్వంలోని ఉన్నత పదవులైనా దుర్వినియోగంచేసే ధోరణి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిలో వున్నదని, అమెరికా 1959 జూన్ 15 వ తేదీతో అప్పటి హిమాచల్‌ప్రదేశ్ లెఫ్టినెంట్ గవర్నర్ ఖాసీ ఒక లేఖను ఉదహరిస్తూ నేడు అలహాబాద్ హైకోర్టు ముందు న్యాయవాది శ్రీ శాంతిభూషణ్ పేర్కొన్నారు.

శ్రీమతి గాంధి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించే నిమిత్తం ప్రభుత్వోద్యోగిగావున్న శ్రీ కపూర్ సేవలను వినియోగించుకొన్న సమస్యపై శ్రీమతి గాంధి. శ్రీ యశ్ పాల్‌కపూర్‌లు ఎస్సిన సాక్ష్యాన్ని ఖండిస్తూ న్యాయవాది శ్రీ శాంతిభూషణ్ లెఫ్టినెంట్ గవర్నర్ భద్రిరాజా ఒక ఉప ఎన్నిక సమస్యపై అప్పటి కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు శ్రీమతి గాంధికి పంపిన లేఖల నుంచి కొన్ని భాగాలను ఉదహరించారు.

1971 లోకసభ ఎన్నికలలో రాయ్‌బరేలి నుంచి శ్రీమతి గాంధి ఎన్నికను సవాలు చేస్తూ శ్రీ రాజ్‌నారాయణ్ దాఖలుచేసిన పిటిషన్‌లో నేడు ఆరవ రోజున న్యాయమూర్తి శ్రీ జగన్మోహన్‌లాల్ సిన్హా ముందు తన వాదనలు కొనసాగిస్తూ, పరిస్థితులు చాలా వ్యతిరేకంగా వున్న సమయంలో తన పార్టీ అభ్యర్థిని గెలిపించడానికి గవర్నర్ సేవలను కూడా శ్రీమతి గాంధి వినియోగించుకున్నారన్న విషయాన్ని ఈ లేఖ స్పష్టంగా సూచిస్తున్నదని శ్రీ శాంతిభూషణ్ ప్రకటించారు.

ఈ లేఖ ఇలా తెలుపుతున్నది: "మీ ఆశీస్సుల బలంవల్ల. దైవానుగ్రహంవల్ల హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెసు ఉప ఎన్నికలో గెలిచింది. మీకు కాంగ్రెసు అధ్యక్ష పదవిని స్వీకరించిన తర్వాత కాంగ్రెసు కలిసిన ఎక్కువగా పోటీని ఎదుర్కొన్న ఉప ఎన్నిక ఇది.

"నన్ను మీరు ఒక అతికఠినమైన పరీక్షకు గురి చేస్తున్నారని నేను మీకు సూచి చేయకుండా వుండలేకపోయాను. ఈ ఉపఎన్నికకు అభ్యర్థిగాఎన్నికైనప్పటికీ విశ్వాసాన్ని కీర్తిని ఆర్జించగలిగానో చూడండి. అయితే పార్టీకోసం 1200 రూపాయలను మాత్రమే వినియోగంగా పొందగలిగాను. అందులో ఏభై అవలను గడించే బంగళా దుంపల సర్దుబాటు నుంచి వెయ్యి రూపాయలను, మరి ఇద్దరు వ్యక్తుల నుంచి రెండువందల రూపాయలను అయన సమాలు చేశాను. ఇవి అభ్యర్థి నిధులను పొందినట్లు ఎవరైనా రెండు అంతకంటె సత్య విదూరమైన విషయం ఏమీ వుండబోదు. ఈ ఎన్నిక కేవలం కాంగ్రెసు పేరుతోనే జరిగింది. అకారణంతోనే అది నెగ్గగలిగింది. అభ్యర్థి పేరు చెప్పి ఓట్లు కోరడంఅప్రతిష్ఠాకరంగా భావించిన ప్రదేశాలు ఎన్నోవున్నాయి.

(మిగతా 3వ పేజీలో)

గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులు

మే 2, 3, 4 తేదీలలోనిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29— గుజరాత్ అసెంబ్లీ ఎన్

1975 ఏప్రిల్ 30 బుధవారం	1975 మే 1 గురువారం
శ్రీ రాక్షస నామ సంవత్సర చైత్ర శు॥ పంచమి: రా॥ 9_32 మూల: రా॥ 4_11 వర్జ్యం: ము॥ 2_31 నుంచి 4_00 వరకు	శ్రీ రాక్షస నామ సంవత్సర చైత్ర బ॥ షష్ఠి: రా॥ 10_08 పూర్వాషాఢ: రా॥ 5_20 వర్జ్యం: రా॥ 1_53 నుంచి 3_35 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

ఆంధ్ర మెడికల్ కాలేజి

విశాఖపట్టణంలోని ఆంధ్ర మెడికల్ కాలేజికి యాభై ఏళ్ళ దీర్ఘచరిత్ర వున్నది. ఇన్నేళ్ళుగా అది ఎందరో ఉన్నత శ్రేణి వైద్య నిపుణులను తయారుచేసి రాష్ట్రానికి, దేశానికి గణనీయమైన సేవ చేసింది. అది ఇప్పుడు స్వర్ణోత్సవం జరుపుకొంటున్నది.

ఈనాడు అది దేశంలోని ఉత్తమ వైద్య విద్యా సంస్థలలో ఒకటిగా గణుతి కెక్కింది. కాని, ఈ స్థితికి రావడానికి ముందు అది ఎన్నో చిక్కులు ఎదుర్కొనవలసి వచ్చింది. 1905లో ఈ సంస్థ ఒక చిన్న మెడికల్ స్కూల్‌గా ప్రారంభమైనది. 1923 లో మెడికల్ కాలేజిగా రూపొందింది. 1926 లో ఆంధ్ర విశ్వ విద్యాలయానికి అనుబంధ సంస్థ అయింది. కాని, ఆ తర్వాత కూడా పది పన్నెండేళ్ళ పాటు దాని డిగ్రీలకు అఖిల భారత స్థాయిలో పరిగణన లభించలేదు. కీర్తిశేషులు డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్‌తోసహా ఎందరో, ఎన్నో విధాలుగా చేసిన కృషి ఫలితంగా ఆంధ్ర మెడికల్ కాలేజి క్రమక్రమాభివృద్ధి చెందింది. 1925 లో 32 మంది విద్యార్థులతో ప్రారంభమైన ఈ సంస్థలో నేడు 150 మందికి ఏటా ప్రవేశం లభిస్తున్నది.

సోమవారం నాటి స్వర్ణోత్సవ సభలో వైస్ ఛాన్సలర్ శ్రీ అప్పారావుతోసహా పలువురు ప్రముఖులు ఈ కాలేజిని ఇంకా అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకతను, ఇందుకు నిధులు సమకూర్చవలసిన అవసరాన్ని వివరించారు. సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఇందుకు సమాధానంగా నిర్దిష్టమైన అభివృద్ధి పథకాలను రూపొందిస్తే నిధుల మంజూరు ఒక సమస్య కాబోదని హామీ ఇచ్చారు. కేవలం వైద్యులను తయారుచేయడమే కాక, ఆధునిక వైద్యంలో మౌలికమైన పరిశోధన కేంద్రంగా కూడా ఈ సంస్థ అభివృద్ధికి ప్రయత్నాలు జరగగలవని ఆశించాలి.

ఆంధ్ర మెడికల్ కాలేజి తర్వాత రాష్ట్రంలో పెక్కు వైద్యకళాశాలలు అవతరించాయి. వైద్య విద్య వ్యయంతో కూడినదైనా, పలువురు దానివల్ల ఆసక్తితో ముందుకు వస్తున్నారు. మొత్తం దేశానికివలె రాష్ట్రానికి కూడా వైద్యుల కొరత వున్నది. అదే సమయంలో వైద్యవిద్య చదివినవారిలో నిరుద్యోగం కూడా వున్నది. ఇది విచిత్రమైన పరిస్థితి. విద్యానంతరం ప్రతివారు పట్టణాలకే ఎగబడడం ఇందు కొక కారణం. ఆధునిక వైద్యుడు అడుగు పెట్టని గ్రామాలు వేలాదిగా వున్నాయి. వైద్యులు గ్రామాలకు వెళ్ళడానికి ఇష్టపడడం లేదు. ఇందుకు వారిని ప్రోత్సహించడానికి ప్రభుత్వాలు గైకొన్న చర్యలు ఫలించడం లేదు. ఇందుకు కారణాలను కనుగొని, జనాభాలో అత్యధిక భాగం నివసించే గ్రామ ప్రాంతాలకు వైద్య సహాయాన్ని కల్పించడానికి, దీనిద్వారా వైద్య పట్టభద్రులలో నిరుద్యోగాన్ని తొలగించడానికి గట్టి ప్రయత్నం జరగాలి.

కామన్వెల్తు మహాసభ

ద్వితీయ ప్రపంచ యుద్ధానికి ముందు దాని పేరు బ్రిటిష్ కామన్వెల్తు. ఈనాడు అది పట్టి కామన్వెల్తు మాత్రమే.

ఒకప్పుడు అది శ్వేతజాతి ప్రభుత్వాల క్రిందగల అయిదు దేశాలతో కూడి వుండేది. ద్వితీయ ప్రపంచ యుద్ధం తర్వాత, బ్రిటిష్ వలసపాలననుంచి విముక్తిపొందిన ఆసియన్, ఆఫ్రికన్, మరికొన్ని దేశాలు దానిలో చేరాయి. ఈనాడు దాని సభ్యదేశాల సంఖ్య 34. వాటి జనసంఖ్య సుమారు నూరు కోట్లు.

కామన్వెల్తు విస్తరించినప్పటికీ, దాని ప్రాముఖ్యం పెద్దగా పెరిగినట్టు చెప్పలేము. బర్మా, ఐర్లెండ్ వంటి దేశాలు దానిలో చేరలేదు. మొదట సభ్యదేశాలుగా వున్న దక్షిణాఫ్రికా, పాకిస్తాన్ వంటి దేశాలు ఆ తర్వాత విడిపోయాయి. ఇంత మాత్రాన ఆయా దేశాలకు వచ్చిన నష్టం గాని, సభ్యత్వాన్ని కొనసాగిస్తున్న దేశాలకు లాభం గాని కలిగినట్టు కూడా చెప్పలేము. ఒకప్పుడు వ్యాపార సంబంధమైన కొన్ని ప్రయోజనాలు వుండేవిగాని, ఇప్పుడు అవి కూడా ఏమంతగా లేవు.

అందువల్ల, కామన్వెల్తు చాల వరకు లాంఛనప్రాయమైన సంస్థగానే మిగిలింది. రెండేళ్ళ కొకసారి సభ్యదేశాల ప్రభుత్వాధినేతలు సమావేశాలు జరుపుతారు. అంతర్జాతీయ సమస్యలను చర్చిస్తారు. కొన్ని నిర్ణయాలకు వస్తారు. వాటి అమలు మాత్రం వేరే విషయం.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఈ సారి జమైకాలో జరుగుతున్న కామన్వెల్తు సమావేశానికి హాజరుకావడాన్నిబట్టి, దానికి ఆమె పూర్వంకంటె ప్రాధాన్యమిస్తున్నారని అనుకోవాలి. ప్రపంచ పరిస్థితి ఇటీవల చాలా మార్పులు చెందిందని, ఆర్థిక విషయాలకు చాలా ప్రాముఖ్యం ఏర్పడిందని ఆమె చెప్పారు. నిజమే, ఈనాడు కామన్వెల్తు దేశాలతో సహా మొత్తం ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్య పెట్రోలు ధరలకు, సరఫరాకు సంబంధించినట్టిది. ఈ సమస్యను ఏ దేశానికి ఆ దేశం తనకు తోచినరీతిగా ఎదుర్కొంటున్నది. ఈ సమస్య, దీనితోపాటు పశ్చిమాసియా సంక్షోభం జమైకా చర్చలలో ప్రాధాన్యం వహించవచ్చు. ఇట్టివే వివిధ అంతర్జాతీయ సమస్యలపై ఒకరి అభిప్రాయాలు ఒకరు తెలుసుకొనడానికి, తదనుగుణంగా తమ తమ విధానాలను రూపొందించుకొనడానికి ఈ సమావేశం తోడ్పడవచ్చు.

ఉత్కళ సర్వోదయ మండలికి విదేశీ ధనం

రాజ్యసభలో హోం మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29— ఉత్కళ సర్వోదయ మండలికి నెదర్లండ్స్ నుంచి విదేశీ కరెన్సీలో 45 వేల రూపాయల మేరకు చెక్కు వచ్చినట్టు ప్రభుత్వానికి సమాచారం అందినదని హోం మంత్రి శ్రీ బ్రహ్మానంద్ రెడ్డి నిన్న రాజ్యసభలో వెల్లడించారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఇటీవల కలకత్తా వెళ్ళినప్పుడు జరిగిన దౌర్జన్య సంఘటనలపై ప్రతిపాదించిన సావధాన తీర్మానంపై చర్చ సందర్భంలో హోం మంత్రి ఈ విషయం చెప్పారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ కలకత్తా సందర్శనకు వచ్చినపుడు ఆయన ఏయే సంస్థలను కలుసుకోవాలనుకుంటున్నారు అనే విషయం ఒక తీర్మానం రూపంలో పార్లమెంటు సభ్యులకు తెలియజేయాలని, అలా కాని పక్షంలో శ్రీ జయప్రకాశ్‌ను కప్పిపుచ్చడానికి లేదా జె.పి. ఉద్యమాన్ని అపఖ్యాతి పాలు చేయడానికి మంత్రి యత్నిస్తున్నట్టు కాగలదని శ్రీ చంద్రశేఖర్ (కాంగ్రెస్) అన్నారు.

రోదసి శాస్త్రవేత్తలకు కర్ణాటక శాసన మండలి అభినందన

బెంగళూరు, ఏప్రిల్ 29— "ఆర్యభట్ట" ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించినందుకు ప్రొఫెసరు సతీష్‌ధావన్ నాయకత్వంగల భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలకు కర్ణాటక శాసన మండలి తన రాష్ట్రప్రజల అభినందనలు తెలియజేస్తూ తీర్మానం ఆమోదించింది.

జాతి అభివృద్ధికి ఆధునిక విజ్ఞానం ప్రయోజనాలను వినియోగించడంలో మన శాస్త్రజ్ఞులు చేస్తున్న కృషికి ఈ విజయం ఒక మైలు రాయి వంటిదని తీర్మానంలో పేర్కొన్నారు.

ప్రపంచ తెలుగు మహాసభలు—ఒక సమీక్ష

(గత సంచిక తరువాయి)

పరరాష్ట్ర ప్రభుత్వం తెలుగు భాషా మాట్లాడుతు. చ తప్పకుండా ఆదరిస్తున్నది. ఉత్తర భారతంలో అనూహ్యప్రకారం దక్షిణాది జిల్లాలలో ఒకదానికి పరిగా నేర్చుకొనవలసివుంటుంది. ఈ విషయంపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాలుగాని, కేంద్ర ప్రభుత్వంగాని తగినశ్రద్ధ చూపడంలేదు. అది రాజ్యాంగపరిధిలోనిదని వాదిస్తారు. అందువల్ల, ఉత్తరాదిలో తెలుగు భాషను ప్రవేశపెట్టే విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్న అభిప్రాయం వ్యక్తం అయింది. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు వార్త ప్రణాళికలను అనుసరించి తెలుగులో పుస్తకాలు సిద్ధంచేసి, ప్రచురించవలసిన అవసరం వుంది.

అంతేకాకుండా, ఆంధ్రప్రదేశ్‌లో మరాఠీ, కన్నడ, తమిళం, ఉర్దూ మొదలైన మాతృభాషలు గలవారికి అది మీడియంలో తరగతులు నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకొన్నది. ఇదే విధమైన బాధ్యత ఆయా రాష్ట్రాలలో తెలుగువారిపట్ల తీసుకోవడం నైతికంగా అవసరం. ఇది గుర్తించి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

అన్య రాష్ట్రాలలోని తెలుగువారికి సంబంధించిన ఇలాంటి సమస్యలను పరిష్కరించడానికి మన రాష్ట్ర ప్రభుత్వ విద్యా శాఖలో ఒక విభాగం నెలకొల్పడానికి ముఖ్యమంత్రి అంగీకరించారు.

ప్రజాస్వామ్యం సక్రమంగా పనిచేయడానికి, దాన్ని అర్థవంతంచేయడానికి ప్రజల భాషలో ప్రభుత్వ కార్యకలాపాలు జరగాలి.

గత సంవత్సరం ఉగాది నుంచి తాలూకా స్థాయిలో పాలన యంత్రాంగం తెలుగులో నిర్వహించవలసి ఆదేశించడం జరిగింది. ఈ సంవత్సరం జిల్లా స్థాయిలో ప్రవేశపెట్టడం జరిగింది.

పాలన యంత్రాంగానికి అవసరమైన భాషను రూపొందించుకోవడానికి ఈ మహాసభలు సాధించిందే మిటో అర్థం కాదు.

గోష్ఠులకు ప్రారంభోత్సవం చేసిన శ్రీ పి. వి నరసింహారావు చేసిన వ్యాఖ్యానమిక్కడ గతించింది.

ఢిల్లీలో ఒక అంధ్రేతరుడు ఒక సభకు ఉన్నాడనీ, "నేను తెలుగులో ప్రసంగించలేను. మీ మధురమైన మీ తెలుగు భాషను ఉచ్చరించడంలో పేరుపొంది దానిని హత్య చేయులేను అన్నారట. అప్పుడు శ్రీ నరసింహారావు మీ రేమి కొత్తగా హత్యచేయవలసిన అవసరం లేదు. ఆ పనిని మా వాళ్ళే ఎప్పుడో ప్రారంభించారు" అన్నారట.

యంత్రాంగంలో వున్నవ్యక్తులు తెలుగువారైనా ఇంగ్లీషులోనే మాటాడుకోవడం ఈనాటికి జరుగుతున్నది. పాడుపోయిన "మెకాలే" విద్యావిధానమే కారణం. ఈ విధానాన్ని ఇక ఎమాత్రం కొనసాగించడం మంచిది కాదు, రాజ్యాంగ విరుద్ధం కూడా.

తెలుగును అధికార భాషగా చేయడానికి ముందు ఇలాంటి మౌలికమైన మార్పులు చేయవలసి వుంటుంది. మెకాలే విద్యావిధానంలో పుట్టి, పెరిగిన అధికారులు ఏర్పాటు అడ్డంకులను గుర్తించి. వాటిని తొలగించడం కు ఈ మహాసభలు తోడ్పడవలసి వున్నాయి. అది జరగలేదు.

అన్యదేశాలలో వున్న తెలుగువారిలో తెలుగు భాషపట్ల, జాతిపట్ల, అభిమానం, గౌరవం పుట్టాయి వారిని మన జాతిచరిత్ర, సాంస్కృతిక ప్రతినిధులుగానే కాకుండా, వాణిజ్య ప్రతినిధులుగా వినియోగించుకున్నప్పుడే సభల సార్థకత, ప్రయోజనం పుటుంది.

గోష్ఠులు

13 వ తేదీనుంచి 18 వ తేదీవరకు 23 గోష్ఠులు జరిగాయి. తెలుగుభాష, సంస్కృతి చరిత్ర, సాంఘిక జీవనం స్వాతంత్ర్యోద్యమం, ఆర్థిక వికాసం, విజ్ఞాన శాస్త్రం, అన్యదేశాలలో తెలుగువారు మొదలైన అంశాలపై ఈ గోష్ఠులు జరిగాయి

వీటిలో ఎందు, మూడు గోష్ఠులుమినహా మిగతా గోష్ఠులు జరగవలసినస్థాయిలోజరగలేదు. అంశాలను క్షుణ్ణంగా, సమగ్రంగా, లోతుగా పరిశీలించలేదు, వక్తలుగాపాల్గొన్న వారి ఉపన్యాసాలు బాలవరకు పేలవంగా వున్నాయి.

గోష్ఠుల మధ్యలో మంత్రులకు, రాజకీయ నాయకులకు ఉపన్యాసాలు చెయడానికి అవకాశం ఇవ్వడం అనవసరం. దీనివల్ల ప్రతినిధులకు, ముఖ్యంగా విదేశ ప్రతినిధులకు తగిన అవకాశం లభించలేదన్న అసంతృప్తి సభలో కనిపించింది.

ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న మహాసభలకు దూర, దూర ప్రాంతాలనుంచి వచ్చిన తమకు తగిన సమయం లభించలేదనుకు వారు అసంతృప్తి వ్యక్తం చేశారు కూడా

ఫిజీనుంచి వచ్చిన ప్రతినిధి ఒకరు— రెండు మూడు నిమిషాలలో భావాలను వ్యక్తంచేయడానికి మేము భాషావేత్తలం కాదు, మంత్రవేత్తలం కాదు అని విమర్శగా చెప్పాడు.

అవకాశం లభించినా, అయిదు నిమిషాలు, మూడు నిమిషాలు, రెండు నిమిషాలలో ముగించాలని గోష్ఠి నిర్వాహకులు కాల నియమం పెట్టడం భావ్యంగా లేదు.

గోష్ఠులలో ప్రధాన వక్తలుగా పాల్గొన్న వారు స్వీయం తమ ఉపన్యాసాలను విషయాంతరాలకు మళ్ళించారనే చెప్పాలి.

రెండవ తరగతి తదితర పగటు విద్యార్థి ఎక్కాలను మధ్యనుం చెప్పమన్నా మొదటి నుంచే చెప్పుండి సాధ్యం కానట్టు— ఉపన్యాసకులు కూడా ఇతరేతర అంశాలు నుంచి తెలుగు జాతి చరిత్రను, సన్నివేశాలను, తెలుగు సాహిత్యాన్ని, దండి సత్యాగ్రహం నుంచి స్వాతంత్ర్యోద్యమాలను చెప్పడం ప్రారంభించడం వల్ల, గోష్ఠుల అంశాలకు ప్రాధాన్యత ఇవ్వ స్థాయిలేదు. గోష్ఠులకు చెప్పుకునే కార్యక్రమాలకు కూడా తగిన విలువ రాలేదు.

గోష్ఠులవల్ల వచ్చిన ఫలితాలేవో ఇదమిత్థంగా తెలియదు.

ఈ సందర్భంగా, గత జనవరిలో నాగపూర్‌లో జరిగిన విశ్వ హిందీ సమ్మేళనం జరిగిన తీరును ప్రస్తావించడం సముచితం కాగలదు.

ఆ సమ్మేళనం "సెమినార్ పద్ధతి"లో జరిగింది. హిందీ భాషను అంతర్జాతీయ భాషగా గుర్తించాలన్న ఏకైక లక్ష్యమే ఆ సమ్మేళనం ఉద్దేశ్యం. అందువల్ల గోష్ఠులలో ఆ లక్ష్యానికి ఉద్దేశించిన అంశాలే ప్రాధాన్యతకు వచ్చాయి. అంతర్జాతీయ భాషగా హిందీకి గుర్తింపు రావడానికి దాని భాషాసంపద, భారతదేశంలో జాతీయభాషగా హిందీకి వున్న ప్రాధాన్యత, దాని సుసంపన్నత, మొదలైన అంశాలపై కూలంకషంగా చర్చ జరిగి, అంతర్జాతీయ భాషగా గుర్తింపుదానికి హిందీకి తగిన నాధార సామాగ్రి వుంది అని ఇదమిత్థంగా తెల్పి చెప్పడం జరిగింది. ఆ గోష్ఠులలో, ప్రపంచంలోని 94 విశ్వవిద్యాలయాలలో హిందీ భాషపై జరుగుతున్న పరిశోధనలు, అధ్యయనం మున్నగు అంశాలపై విదేశీ ప్రతినిధులు పలువైన పత్రాలను సమర్పించారు. అన్యదేశాలలో భారతదేశం ప్రాధాన్యతను గుర్తించినట్టే దాని జాతీయభాషగా హిందీని గుర్తించిన అంశంకూడా సమ్మేళనంలో ప్రస్తావనైంది,

హిందీ సమ్మేళనంలో కేవలం విద్యావంతులు, భాషావేత్తలు పాల్గొనడానికి అవకాశం కల్పించడం జరిగింది. అందువల్ల పరిమిత సంఖ్యలో హాజరయ్యారు. పరిమితమైన సాంస్కృతిక కార్యక్రమాలనే రూపొందించారు.

ఇక మన తెలుగు సభల ఉద్దేశ్యం వేరు సామాన్య "ప్రజానీకానికి" భాగస్వామ్యం కల్పించి, భాష ద్వారా భావ సమైక్యం కలిగించడం ప్రధానోద్దేశ్యం.

గోష్ఠుల అత్యున్నత స్థాయిలో నిర్వహించే మహాసభల పేరున పెరిగేది.

సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రతి రోజు—రాత్రిపూట—12 లేక 13 గంటలపాటు నిర్విరామంగా సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరిగింది. సంగీత, నృత్య, నాటక ప్రక్రియలతోపాటు తెలుగువారికి ప్రత్యేకమైన బుర్రకథలు, అవధానం మొదలైనవి కూడా ఏర్పాటు చేశారు.

సాంస్కృతిక కార్యక్రమాలలో సుమారు 15 వందల మంది కళాకారులు పాల్గొన్నారు.

ఒక్క నిమిషమైనా వృథా కాకుండా క్రిక్కిరిసిన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. వీటిలో కొన్నింటికి ప్రజలు అధికసంఖ్యలో హాజరయ్యారు.

సినిమా నటీనటులు పాల్గొన్న కార్యక్రమాలను జనులు ఆసక్తితో చూచారు. వారి పట్ల ప్రజలకున్న మోజు అభిమానం వ్యక్తమైనాయి.

సాంస్కృతిక కార్యక్రమాలు చూడడానికి ప్రజలు రాజకీయ పందిరికి రద్దీకుండా జనం వచ్చారు. అదే సంఖ్యలో ప్రవేశం లభించక వెళ్ళిపోయారు.

రూపొందించిన కార్యక్రమాలు—90 శాతం వరకు—గత సంవత్సరం అఖిల భారత స్థాయిలో జరిపిన సాంస్కృతికోత్సవాలు, దాదాపు ఉత్సవాల సందర్భాలలోప్రదర్శించినవే.

వీటిని గ్వాలియర్‌లో కూడున్న వారు చూచేందుకు 71 టెలివిజన్ సెట్లను ఏర్పాటు చేయడంవల్ల ఇన్నింటి లేకపోయింది మైదానంలో క్రింద కూడున్న 50, 60 వేల మంది సౌకర్యం కోసం కూడా టెలివిజన్ సెట్లు ఏర్పాటు చేస్తే బాగుండేది. ఇది లేకపోవడంవల్ల అన్య రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులకు పూర్తి అసౌకర్యం కలిగింది.

రంగస్థల నిర్మాణంలో కూడా లోపం వుంది. నాలుగు అడుగుల ఎత్తు కాకుండా ఎనిమిది అడుగుల ఎత్తు పెంచితే బాగుండేదనీ ముందు వాడ్డునే మంచుకుర్చీలు, వి.ఐ.పి. లకు అసౌకర్యంగా వుంటుందని ఎత్తు తక్కువ పెట్టాల్సి వచ్చిందనీ అన్నారు.

రంగస్థల వైశాల్యం కూడా పెంచితే బాగుండేది ఉపన్యాసాలు, సన్మాన కార్యక్రమాలతో వేదిక మరీ క్రిక్కిరిసిపోయేది

ప్రభుత్వ అధ్యక్షతలో జరిగే సినిమా, సాంస్కృతికోత్సవాలకు ఎప్పుడూ సామాన్య పౌరులు పాల్గొనే అవకాశం కల్పించలేదు. రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసుండడం వల్ల, పరిమిత సంఖ్యలో వారు, పరిమిత సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ కారణంవల్ల ఈ అవకాశాన్ని జారవిడచకుండా సాంస్కృతిక కార్యక్రమాలను చూడడానికి అసక్తితో సామాన్యులు హాజరయ్యారు

అంతేకాక, ప్రజలలో భాషాభిమానం, సాంస్కృతికాభిమానం వున్నాయన్న విషయం మహాసభలు ప్రస్ఫుటం చేశాయి. ఇంతకాలంగా వీటిని ప్రభుత్వం ప్రక్షంగా వినియోగించుకోలేదన్న విషయం కూడా మహాసభలు వెల్లడి చేశాయి. ఇక ముందు ప్రభుత్వం ఏర్పాటుచేసే సాంస్కృతిక కార్యక్రమాలను, ప్రతి సంవత్సరం నిర్వహించే చలన చిత్రోత్సవ ఇహుమతి ప్రదానోత్సవాలను సామాన్యులకు అందుబాటులో వుండే విధంగా ఏర్పాటు చేయాలి.

(సశేషం)

పరీక్షా ఫలితాల రద్దుతో ఆగిపోయిన వివాహం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 29— గత మార్చిలో జరిగిన ఇంజనీరింగ్ పరీక్ష ఫలితాలను ఉస్మానియా విశ్వవిద్యాలయం రద్దుచేయడంతో ఒక యువకుని వివాహం రద్దయిపోయిన ఉదంతం నిన్నటికల్లా తెలియవచ్చింది.

ఈ యువకుడు, పరీక్షలో ఉత్తీర్ణుడైనట్టు ప్రొవిజనల్ సర్టిఫికెట్ కూడా దొరకడంవల్ల అతనికి 50 వేల రూపాయల కట్నం ఇచ్చి, కన్యాదానం చయడానికి అంగీకరించిన ఒక భూస్వామి కొంత పైకం అడ్వాన్సుకూడా ఇచ్చాడు.

పరీక్షలో విద్యార్థులు తప్పుడు పద్ధతులు అవలంబించారని అరోపణ జరుపుకావడంతో పరీక్షలు రద్దుచేసి సర్టిఫికెట్స్ కూడా తిరిగి ఇచ్చివేయవలసిందిగా విద్యార్థులను విశ్వవిద్యాలయం కోరింది. ఈ విషయం తెలిసిన పెండ్లి కుమార్తె తండ్రి సంబంధం ఉపసంహరించుకున్నట్టు తెలియజేస్తూ అడ్వాన్స్ ఇచ్చిన కట్నం డబ్బు తిరిగి చెల్లించవలసిందిగా పెండ్లికొడుకు తండ్రిని కోరాడు.

పరీక్షల రద్దు సుమారు రెండు వందల మందికి వర్తించింది.

అధ్యాపకులు తమకు సక్రమంగా బోధించకపోవడం వల్ల తాము సాంప్రదాయం ప్రకారం కాపీకొట్టే తప్పుడు మార్గాలు అవలంబించామని. అందుకు తమను విడిచిపెట్టాలని విద్యార్థులు అర్థించడంగా, విద్యార్థులు తరగతులకు హాజరై చదువుకోలేదని అధ్యాపకులు వాదిస్తున్నారు.

విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ జగన్ మోహనరెడ్డి అసమర్థులైన కొందరు అధికారులపై కూడా చర్యలు తీసుకొంటున్నారని, ఏమీ తెలియని అసమర్థులైన వారు ఇంజనీరుగా చలామణి అయితే, దేశం సర్వనాశనంకాగలదనే వైఖరిని అవలంబించారని తెలిసింది.

ఇంతకుముందు ఇంజనీరింగ్ కోర్సు చదువుకుంటడగానే, అనుభవం కొరకు వివిధ పరిశ్రమలలో విద్యార్థులకు కాంట్రాక్టిక ఉద్యోగాలు ఇప్పించేందుకు కూడా శ్రీ జగన్ మోహనరెడ్డి ప్రయత్నం చేస్తున్నారు.

పార్టీ నాయకుని ఎన్నిక మీరు ఆజ్ఞాపించినట్టు ఏకగ్రీవంగానే జరిగింది.

జర్నలిస్టులలో పోటీ సంఘాల సభ్యత్వ పరిశీలన

ఢిల్లీ హైకోర్టు ముందు కేంద్ర ప్రభుత్వం దాగ్దానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29— వర్కింగ్ జర్నలిస్టుల తరపున వేజ్‌బోర్డులో ఎవరికి ప్రాతినిధ్య మివ్వాలన్న విషయాన్ని నిర్ణయించే నిమిత్తం రెండు పోటీసంఘాల సభ్యత్వం వివరాలను తిరిగి పరిశీలన జరపాలని ఉత్తరువులు చేయాలనని ఢిల్లీ హైకోర్టుముందు ఇండియా ప్రభుత్వం వాగ్దానం చేసింది.

1974 డిసెంబర్ 31వ తేదికి వర్కింగ్ జర్నలిస్టుల భారత సమాఖ్య, నేషనల్ జర్నలిస్టుల యూనియన్ ఉనికిలోవున్న సభ్యత్వం సంఖ్యా వివరాలను దక పారిశ్రామిక న్యాయస్థానం అధిపతి పరిశీలిస్తారు.

వేజ్‌బోర్డుకు ప్రతినిధులను ఎన్నిక చేయడానికి విలుగా అయిన ఈ కార్యక్రమాన్ని సాధ్యమైనంత త్వరలో పూర్తి చేస్తారు

వేజ్‌బోర్డుకు వర్కింగ్ జర్నలిస్టుల భారత సమాఖ్య తరపున ఇద్దరు ప్రతినిధులను ప్రభుత్వం నామినేట్ చేయడాన్ని సవాలుచేస్తూ నేషనల్ జర్నలిస్టుల యూనియన్ దాఖలు చేసిన రిట్ పిటిషన్ నేడు ఢిల్లీ హైకోర్టులో విచారణకు వచ్చినప్పుడు ఈ వర్ణనయాలు జరిగాయి.

సభ్యత్వం సంఖ్యా వివరాలను పరిశీలించడంలో అవకతవకలు జరిగినందువల్ల వేజ్‌బోర్డుకు ప్రతినిధుల నియామకం చెల్లదని నేషనల్ యూనియన్ పేర్కొన్నది.

నేడు ఈ పిటిషన్ విచారణకు వచ్చినప్పుడు 1973 డిసెంబర్ 31 వ తేదీకి బదులు 1974 డిసెంబర్ 31 వ తేదీకి వర్కింగ్ జర్నలిస్టులలోవున్న రెండు పోటీ సంఘాల సభ్యత్వాన్ని తిరిగి పరిశీలించడానికి అంగీకరించినట్టు ప్రభుత్వం ప్రకటించింది.

ప్రభుత్వం ఇచ్చిన హామీపై పిటిషన్‌ను ఉపసంహరించుకున్నట్టు పేర్కొని, దాన్ని త్రోసివేస్తున్నట్టు హైకోర్టు డివిజన్ బెంచి తెలియజేసింది. పోటీసంఘాల సభ్యత్వాన్ని సరిచేసి వీలైనంత త్వరలో తిరిగి పరిశీలన జరగాలనన్న ఆశాభావాన్ని కోర్టు వెలిబుచ్చింది.

జర్నలిస్టుల వేజ్‌బోర్డు వాయిదా తప్పదా?

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29— వర్కింగ్ జర్నలిస్టుల పోటీ సంఘం నేషనల్ యూనియన్ వివాదం లేవనెత్తిన పరిణామం వేజ్‌బోర్డు వియామకం నిరవధికంగా వాయిదా పడగలదని నేడు కార్మిక మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఒకరు సూచించారు.

ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నేషనల్ జర్నలిస్టుల యూనియన్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను ఉపసంహరించుకొన్నట్టు భావించి, దాన్ని త్రోసివేస్తూ ఢిల్లీ హైకోర్టు ఉత్తరువు చేసింది.

ఈ పరిస్థితిపట్ల నాన్-జర్నలిస్టు పత్రికా ఉద్యోగులకు వేరుగా కొత్త వేజ్‌బోర్డును ఏర్పాటుచేసే విషయాన్ని గురించి ప్రభుత్వం పరిశీలించవచ్చు.

పీకింగ్ అక్కసు

పీకింగ్, ఏప్రిల్ 29— పీకింగ్‌ను ఇండియా 'కబళించడాన్ని' మన ప్రభుత్వం గుర్తించలేదని చైనా నేడు వ్యక్తం చేసింది.

"భారతీయ సామ్రాజ్యవాదుల" కర్ణయానికి "బో యెట్ రివిజనిస్టు సోషల్ ఇంపీరియలిజమ్" మద్దతుకలదని ఆ ప్రకటనలో ఆరోపించారు.

భారతీయ శాస్త్రవేత్తలు సాధించిన మరొక విజయం

రాజస్థాన్‌లోని జయపూరుకు రెండువందల కిలోమీటర్ల దూరంలో కత్రివద్ద రాగి క్షేపాలుకలవు. ఈ క్షేపాలు "పింగాన" మరియు "రిషులిపుర్" వరకు వ్యాపించాయి ఈ సంవత్సరం ఫిబ్రవరి మాసంలో భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఈ బృహత్తర పరిశ్రమను ప్రారంభోత్సవం చేశారు.

"క్షేత్ర" ఒక పదమైన "రాగి గడ్డ" అని పూర్వకాలపు శాస్త్రజ్ఞులు చెబుతున్నారు.

ఈ క్షేపాల నుంచి మౌర్యసామ్రాజ్యపు కాలంలో కూడా ముడి రాగిని బయటతీశారు. గనుల నుంచి ముడి రాగిని అది పరిశుద్ధంచేసి. దాన్ని ఉత్పత్తిలో ఉపయోగించడం సాధ్యమైనా

భారత విజ్ఞాన శాస్త్రజ్ఞులు, ఉత్పత్తి ప్రణాళికలో కొత్త రకపు సాంకేతిక పద్ధతులకు దూరకల్పన చేసే పనికి పూనుకున్నారు. ఈ రకపు మొదటి పారిశ్రామిక పద్ధతి రాజస్థాన్‌లో జయపూరు సమీపాన ఇప్పుడు నిర్మాణంలో వున్న "క్షేత్ర" పరిశుద్ధ కర్మాగారం. ఈ కర్మాగార స్థాపనకు ఇదొక అపూర్వ అధ్యాయమైన రూపుగా కనిపిస్తుంది. అనేకసేల హెక్టార్ల దూమిలో రాగి క్షేపాలు. కర్మాగారానికి సమీపాన ఇప్పుడు వెలుస్తున్న మహానగరం ఆ నగరంలో నివసించే కార్మికులకు మెరుగైన జీవన పరిస్థితులు కల్పించే పండువుగా కానవస్తుంది. ఈ బృహత్తర కర్మాగారంలో 90 శాతం పరిశుద్ధమైన రాగి లభించగలదు. ఈ కర్మాగారం పూర్తి చేయడం ప్రారంభించి నప్పటినుంచి దేశంలో రాగి ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధిస్తున్నది.

సాంకేతిక వివరాలు

ఈ పారిశ్రామిక ఉత్పాదనలో ఇతర దేశాలనుంచి ప్రస్తుతం దిగుమతి చేసుకుంటున్న "గంధక ఆమ్లం" ("సల్ఫ్యూరిక్ ఆసిడ్") "పాస్ఫెట్" ఎరువు లభించగలవు ప్రతి ఏటా ఈ దిగుమతులకు సుమారు మూడు వందలకోట్ల రూపాయలు ఖర్చుకావలసివస్తుంది. ఈ బృహత్తర పరిశ్రమ పూర్తి ఉత్పాదనకు సిద్ధికి వచ్చినప్పుడు ఏటా ఈ "వాన్ ఆసిడ్", వేయి మెట్రిక్ టన్నుల "జిప్సమ్" అరువందల మెట్రిక్ టన్నుల "సూపర్ ఫాస్ఫేటు" ఎరువులు ప్రతిదినం లభించగలవని పట్టారు కాస్త్రజ్ఞులు తోస్యం చెబుతున్నారు.

జయపూరు మైనింగ్ కార్పొరేషన్ వారు 1944 నుంచి 1956 వరకు ముడి రాగిని ఉత్పత్తి చేస్తూ వచ్చారు. భారతదేశపు టూగర్వ

ప్రతి రైతులకు లాభసాటి ధర లభించే సమగ్ర విధానం

ప్రభుత్వ పరిశ్రమల పరిశీలక కమిటీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29— ప్రతిఉత్పత్తిదారులు, ఉత్పత్తి అయిన వస్తువుల ధరలలో తమ న్యాయమైన వాటా పొందేందుకు వీలుగా సమగ్రమైన జాతీ విధానం రూపొందించాలని ప్రభుత్వ రంగం సంస్థల పనితీరును పరిశీలించే కమిటీ ప్రభుత్వాన్ని కోరింది.

పార్లమెంటుకు సమర్పించిన తన 68వ నివేదికలో, రైతులకు వర్తించే ధరకు, వస్తువుల ధరలకు పొంతన లేకపోవడాన్ని కమిటీ విమర్శించింది. కాటన్ కార్పొరేషన్ నిర్ణీతమైన ధరలకు మాత్రమే వ్రత్తిని అమ్మడంవల్ల, వినియోగదారులకు పెద్ద ప్రయోజనం లేనందువల్ల, ప్రయివేటు రంగం మిల్లులు విపరీతంగా లాభాలు ఆర్జిస్తున్నాయని కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది.

ప్రభుత్వం వ్రత్తి విధానాన్ని కమిటీ విశదంగా విమర్శించింది. సంబంధిత వర్గాలకు చెందిన వినియోగదారుల అవసరాలకు అనుపుగా వ్రత్తి దిగుమతిని అనుమతించడం, కాటన్ కార్పొరేషన్ చే వ్రత్తి కొనుగోళ్ళు ఎండాబ్, హర్యానా, రాజస్థాన్‌లకే పరిమితం కావడం ఈ కమిటీ తీవ్ర విమర్శలకు గురియాయ్యాయి. కార్పొరేషన్ గతంలో చేసిన కొనుగోళ్ళపై ఉన్నంగా దర్యాప్తు జరిపించాలని కమిటీ ప్రభుత్వాన్ని కోరింది.

అధికవరకులు లేక స్వదేశమార్కెట్‌లో కార్పొరేషన్ వ్రత్తి కొనుగోలుచేయలేని స్థితిపట్ల కమిటీ తన తన నివేదికలో విచారం వ్యక్తంచేసింది.

పెట్టుబడులపై 50 శాతాన్ని రాయితీదారీ వేసే పద్ధతిపై కార్పొరేషన్ చేపట్టిన కొనుగోలు విధానంవల్ల, వెంటనే డబ్బు చేతికివస్తుందనే ఆశతో రైతులు తక్కువ ధరకు ప్రయివేటు వర్తకులకు తమ విల్వలను అమ్మివేసే పరిస్థితి ఏర్పడగలదని కమిటీ పేర్కొన్నది. ఇందువల్ల, వ్రత్తి రైతులకు లాభకరమైన ధర లభించాలంటే ప్రాథమిక ఉత్పత్తే దెబ్బతినిపోతుందని కమిటీ హెచ్చరించింది.

ఒరిస్సాకు ఆంధ్రనుంచి బియ్యం

విశాఖపట్నం, ఏప్రిల్ 28— కేంద్ర ప్రభుత్వం అనుమతిస్తే ఒరిస్సాకు ఆంధ్రప్రదేశ్ బియ్యం సప్లయి చేయగలదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నే డిక్కడ విలేకరులతో మాట్లాడుతూ వెల్లడించారు.

ఒరిస్సాలో ఏర్పడిన కొరత పరిస్థితులను తట్టుకొనడానికి అ రాష్ట్రానికి ఆంధ్రప్రదేశ్ బియ్యం సరఫరా చేసే విషయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రితో ఒరిస్సా ఆహార శాఖ మంత్రి శ్రీ బి. పాణిగ్రాహి నే డిక్కడ తర్చలు జరిపారు.

జోహన్స్‌బర్గ్‌లో ఇజ్రాయెలీ కాన్సులేట్ స్వాధీనం

జోహన్స్‌బర్గ్, ఏప్రిల్ 28— జోహన్స్‌బర్గ్ దౌత్యాధికారిగల ఇజ్రాయెలీ కాన్సులేట్ కార్యాలయాన్ని మరుతుపాకులతో ఆయుధాలు చేరిస్టులు నేడు స్వాధీనం చేసుకున్నారు.

చెరిస్టులు విచ్చలవిడిగా పీపులో కాల్పులు జరపడంతో కనీసం 41 మంది గాయపడ్డారు.

చెరిస్టులు తమకు ఫోన్ చేసి కాన్సులేట్ కార్యాలయంలోని అయిదుగురు సహాయకులను నిర్బంధంలోకి తీసుకున్నారని చెప్పినట్టు సబ్ రేడియో ప్రకటించింది. అంతకంటె వివరాలు చెప్పలేదు.

చెరిస్టులు చనిపోతులు ఏమైనా విడిచారేమో తెలియలేదు. చెరిస్టులు ఎవరైనది ఇంకా గుర్తించలేదు.

మంత్రివర్గం అత్యవసర సమావేశాన్ని ఏర్పాటుచేస్తున్నట్టు ప్రధాన మంత్రి ప్రకటించారు.

ఆలిండియా ఫిలిం నిర్మాతల మండలి ఉపాధ్యక్షుడు శ్రీ ఎ.ఎల్. శ్రీనివాసన్ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్టులో కొత్తగా విధించిన ఎక్సయిజ్ సుంకం నుంచి ఫిలిం పరిశ్రమకు మినహాయింపు సౌకర్యాన్ని కల్పించాలని కోరినట్లు మద్రాసు వార్త.

చామరాజపేట ఉపఎన్నిక

కన్నడ చలువాళిగర్ అభ్యర్థి విజయం

బెంగళూరు, ఏప్రిల్ 29— కర్ణాటక శాసనసభకు చామరాజపేట నియోజకవర్గం (బెంగుళూరుసిటీ) నుంచి జరిగిన ఉప ఎన్నికలో కన్నడ చలువాళిగర్ పార్టీ అభ్యర్థి గెలుపొందాడు.

ఏడుగురు అభ్యర్థులు పోటీచేసిన చామరాజపేట నియోజకవర్గం ఉప ఎన్నికలో కన్నడ చలువాళిగర్ అభ్యర్థి శ్రీ ప్రభాకర రెడ్డి తన సమీప వ్రత్యర్థి అయిన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ వై. రామచంద్రను 2 000 ఓట్ల తేడాతో ఓడించాడు.

కర్ణాటక అసెంబ్లీలో పార్టీల బలాబలాలు

బెంగళూరు, ఏప్రిల్ 28— శంకేశ్వర్, చామరాజపేట నియోజకవర్గాలలో జరిగిన ఉపఎన్నికలు ఫలితాలు ప్రకటించిన తరువాత 217 మంది సభ్యులు వున్న కర్ణాటక శాసనసభలో వివిధ పార్టీల బలాబలాలు.

కాంగ్రెసు: 165, సంస్థా కాంగ్రెసు: 24, ఇండిపెండెంట్లు: 19, సి. పి. ఐ: 3, సోషలిస్టుపార్టీ: 2, సి. పి. ఎం: 1, జనతా పక్ష: 1, ఖాళీలు: 1.

శ్రీ హెగ్డే ఆరోపణ

నిన్న రాష్ట్ర శాసనసభకు జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెసు పార్టీ వ్రతి ఓటుకు పది రూపాయలు చొప్పున చల్లించిందని కర్ణాటక కౌన్సిల్‌లో ప్రతిపక్ష నాయకుడు శ్రీ రామకృష్ణ హెగ్డే ఆరోపించారు.

కాల్పుల విరమణ సమస్య వుండబోదట

సైగాన్, ఏప్రిల్ 29— సైగాన్ సైన్యం లొంగిపోవడం ఒక్కటే దక్షిణ వియత్నాం యుద్ధానికి పరిష్కారమని ఉత్తర వియత్నాం, విప్లవ ప్రభుత్వాలు అభిప్రాయపడుతున్నట్లు సైగాన్ ఉన్నత సైనికాధికారులు భావిస్తున్నారు.

ఇప్పుడు కాల్పుల విరమణకు విప్లవ ప్రభుత్వం అంగీకరించకపోవచ్చునని కూడా వారు అభిప్రాయపడుతున్నారు.

సైగాన్‌పై నాల్గుదిశల నుంచి దాడి జరుగుతున్నట్లు ఒక సీనియర్ ఉద్యోగి నిన్న ఇక్కడ చెప్పారు.

టాన్‌సన్ హట్ వైమానిక స్థావరంపై జాతీయ విమోచనదళాలు రాకెట్లతో దాడి జరగా ఇద్దరు అమెరికన్ ఫైటర్స్ మరణించారు.

విమోచన దళాలు నేడు మూడు దక్షిణ వియత్నాం విమానాలను కూల్చివేశాయి.

టాన్‌సన్‌హట్‌పై నిన్న 37 ఫైటర్ విమానం దాడి చేయడంతో నిన్న సాయంకాలంనుంచి అమెరికన్ తరలింపు కార్యక్రమాన్ని రద్దుచేశారు.

అమెరికా సైనిక రవాణా విమానం ధ్వంసం

టాన్‌సన్‌హట్ విమానాశ్రయంపద్ద కాంబోడీయులను తీసుకొని వెళ్ళడానికి వేచి వున్న అమెరికా వైమానిక దళానికిచెందిన సి 130 రవాణా విమానాన్ని జాతీయవిమోచన దళాలు ధ్వంసం చేశాయి

సైగాన్‌కు పెక్కు విమానాల పయనం

క్లార్క్ ఎయిర్‌బేస్ (ఫిలిప్పీన్స్), ఏప్రిల్ 29— టాన్‌సన్ హట్ వైమానిక స్థావరంపై విమోచనదళాల పెద్దఎత్తున రాకెట్లతో ఫిరంగులతో దాడి చేస్తున్నప్పటికీ ఈ వైమానిక స్థావరం నుంచి పెక్కు రవాణా విమానాలు సైగాన్‌కు బయలుదేరి వెళ్ళాయి

కంబోడియా కాందీశీకులకు అయిదుకోట్ల డాలర్లు

వాషింగ్టన్, ఏప్రిల్ 29— కంబోడియా కాందీశీకుల సహాయార్థం అయిదు కోట్ల డాలర్లు అర్థ చేయడానికి ఉద్దేశించిన బిల్లును సెనేట్ విదేశ సంబంధాల కమిటీ నిన్న ప్రతిపాదించింది.

ఆంధ్రప్రదేశ్ దుకాణాల ఉద్యోగుల సమాఖ్య విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 29— విద్యుత్ కొతపల్లదుకాణాలు సాయంత్రం ఏడు గంటలకే మూసివేయాలని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను విద్యుత్ కొరత లేకున్న కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ దుకాణాల ఉద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ డి. వెంకటేశం నిన్న విజ్ఞప్తిచేశారు.

దీనివల్ల దుకాణం యజమానులు తమ సంపాదన పోయేదాకా ఉద్యోగం చేయమనే పరిస్థితి వుండదని ఆయన అన్నారు.

ప్రధాని ఇందిరకు కింగ్‌స్టన్‌లో ఘనస్వాగతం : నేడే కామన్‌వెల్త్ సభ ప్రారంభం

కింగ్‌స్టన్, ఏప్రిల్ 28— కామన్‌వెల్త్ దేశాల ప్రధాన మంత్రుల సమావేశానికి హాజరయ్యే నిమిత్తం ప్రధాని శ్రీమతి ఇందిర నేడిక్కడకు రాగానే ఆకర్షణీయమైన దుస్తులు ధరించిన వందలాది మంది జమైకా ప్రజలు హృదయపూర్వకమైన స్వాగతం చెప్పారు.

కామన్‌వెల్త్ ప్రధాన మంత్రుల సమావేశం అరు రోజులపాటు జరుగుతుంది.

విమానాశ్రయం నుంచి స్కైలైన్ హోటల్‌కు కారులో వెడుతూ వుండగా దారిలో 15 కిలోమీటర్ల పొడవున ప్రజలు బారులుతీరి నిలబడి స్వాగతం చెప్పారు.

"పెగాసస్" హోటల్‌లో కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశం జరుగుతుంది. ఈ హోటలుకు సమీపంలోనే స్కైలైన్ హోటల్ వుంది.

పెగాసస్ హోటల్‌కు పెద్దఎత్తున బందోబస్తు చేశారు. ఆ హోటల్‌లో జరిగే సమావేశాలలోనే ప్రధాని శ్రీమతి ఇందిర ఎక్కువ కాలం గడుపుతారు.

ఈ సభలో 34 దేశాల నాయకులు పాల్గొంటారు. ఆ నాయకులలో జరిపే ద్వైపాక్షిక గత సమావేశాలకు అపే ప్రాధాన్యమున్నది.

ద్విపక్ష స్థాయిలో అభిప్రాయాలను పరస్పరం తెలియజేసుకోవడం మరింత ముఖ్యమని ప్రధాని శ్రీమతి ఇందిర తన వెంట వచ్చిన భారతీయ జర్నలిస్టులతో అన్నారు.

నేడు ప్రారంభమైన రెండవ రోజున "దేశాల మధ్య మారుతున్న సంబంధాలు, వాటి ఆర్థిక రాజకీయ పరిణామాలు" అన్న అంశంపై ప్రధాన ఉపన్యాసం చేసిన అనంతరం జమైకా నుంచి బయలుదేరాలని ఆమె తొలుత భావించారు. అయితే వివిధ నాయకులను కలుసుకొనే నిమిత్తం మరి రెండు రోజులపాటు వుండగలరని అన్నారు.

మే నెల్లాల తేదీన తిరిగి వచ్చేలోగా ఎంతమంది నాయకులతో విలైతే అంత మందితోను చర్చలు జరపాలని ఆమె అనుకొంటున్నారు.

మే ఆరవ తేదీవరకు కామన్‌వెల్త్ దేశాల అధినాయక సమావేశం జరుగుతుంది.

భారత ప్రతినిధివర్గానికి విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నాయకత్వం వహిస్తారు.

1971 లో సింగపూర్‌లోను, 1973 లో లండన్‌లోను జరిగిన సమావేశాలకు శ్రీమతి ఇందిర హాజరుకాలేదు.

కింగ్‌స్టన్ సమావేశం ప్రాధాన్యం గురించి వివరిస్తూ, ఈ సమావేశం ఎదుర్కొంటున్న సమస్యలు దశలో జరుగుతున్నదని అన్నారు.

బోట్స్వానా వలస అధిపత్యం దాదాపుగా అంతరించిపోయింది. ఆఫ్రికాలో మార్పులు జరుగుతున్నవని, ఇవి ఏ దశకు పరిణమిస్తాయో గమనించవలసిన కూడా అని అన్నారు.

ప్రపంచంలో ఎక్కువభాగం కామన్‌వెల్త్ దేశాల అధీనంలోనే వున్నదని, కామన్‌వెల్త్ కూడా పరిమాణంలో పెరిగిందని శ్రీమతి ఇందిర పేర్కొన్నారు.

కొన్ని విశిష్ట కార్యక్రమాలపై ఈ సమావేశం విస్తృతమైన గైకొనగలదన్న ఆశాభావాన్ని ప్రధాని వ్యక్తం చేశారు.

ప్రపంచ దేశాలు ఇప్పుడు ఆర్థిక సంబంధాల గురించి వ్యాకుల పడుతున్నవని అన్నారు.

కామన్‌వెల్త్ అన్నవి విధానాలను పక్కనుంచేది కాదని ప్రధాని శ్రీమతి ఇందిర ఉద్ఘాటించారు. అయినా, బహుశా ఉమ్మడి ఆర్థిక వ్యవస్థ అవతరించడం లాంటి సమస్యలను పరిష్కరించడం మంచిదేనని. అభిప్రాయాలను పరస్పరం తెలియజేసుకోవడం వల్ల ఒక నూతన పరిస్థితి ఏర్పడుతుందని, తద్వారా ఇతర అంతర్జాతీయ వేదికలలో గైకొనే నిర్ణయాలు ప్రభావితం కావచ్చని ఆమె అన్నారు.

కామన్‌వెల్త్ దేశాల సభకు ఇండియా నాయకత్వం వహించే పాత్ర గురించి ప్రశ్నించగా ప్రధాని శ్రీమతి ఇందిర ఇలా అన్నారు.

జమైకా ప్రధాని మైఖేల్ మాన్లీ స్వాగతం చెప్పిన తరువాత సభకు హాజరైన అన్ని ప్రతినిధివర్గాల తరపున సమాధానం చెప్పే విశిష్టమైన గౌరవం ఇందిరాయకు లభిస్తుంది.

భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ జి రామానుజం, ఏప్రిల్ 27 వ తేదిన మాట్లాడుతూ, గుప్త ధనం వ్యాపారింగ్ వ్యవస్థలోకి కూడా చొరబడుతున్నందున బ్యాంకు ఉద్యోగులు జాగ్రత్తగా వ్యవహరించి ఈ దోరణిని నివారించాలని సూచించినట్టు మద్రాసు వార్త.

గుజరాత్‌లో రోడ్డు ప్రమాదాలు

తొమ్మిదిమంది మృతి

అహ్మదాబాద్, ఏప్రిల్ 29— గుజరాత్‌లో నిన్న వివిధ ప్రాంతాలలో జరిగిన మూడు రోడ్డు ప్రమాదాలలో తొమ్మిదిమంది మరణించారు. 16 మంది గాయపడ్డారు. వీరిలో నలుగురి పరిస్థితి ప్రమాదకరంగా వున్నది.

రెండు ఆర్.టి.సి బస్సులు గోండల్ పట్టణ ప్రాంతంలో ఢీకొనగా నలుగురు మరణించారు. గాంధీధరం సమీపంలో లారీ, ఫియట్ కారు ఢీకొన్న దుర్ఘటనలో ముగ్గురు మరణించగా, పోరిబందరు సమీపంలో సిటీబస్సు, లారీ ఢీకొనగా ఇద్దరు మరణించారు.

మిన్ సూచనకు వియత్నాంగ్ తిరస్కృతి

సైగాన్, ఏప్రిల్ 28— హనోయి చేసిన, జాతీయవిమోచన సంఘటనదళాలు దాడులు ఉధృతం చేయడం, దక్షిణ వియత్నాం ప్రెసిడెంట్‌గా అధికారం స్వీకరించిన జనరల్ దువాంగ్ వాన్ మిన్ తక్షణమే యుద్ధ విరమణ జరగాలంటూ చేసిన ప్రతిపాదనను రోనివుచ్చడంతో సైగాన్ పతనం నేడు అనివార్యంగా కన్పిస్తున్నది.

ప్రెసిడెంట్ భవనం సమీప ఇయళ్ళలో విమానాలు బాంబులు వేసినాయి. టాన్‌సన్ హట్ విమానాశ్రయంపైన కూడా బాంబులు వేయగా అందు విమానాలు ధ్వంసమైనాయి.

నేడే పే కమిషన్ నివేదిక సమర్పణ

హైదరాబాద్, ఏప్రిల్ 29— పే కమిషనర్ శ్రీ ఆర్.ప్రసాద్ రేపు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుకు నివాస గృహంలో నివేదికను అందజేస్తారు.

శ్రీ ప్రసాద్ సదరు నివేదికను చదివిన అనంతరం రేపు సాయంత్రం ఢిల్లీ వెళతారు.

శ్రీకాకుళం జిల్లాలో సహాయ కార్యక్రమాలకు 50 లక్షలు

కేటాయిస్తున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటన

విశాఖపట్నం, ఏప్రిల్ 29— శ్రీకాకుళం జిల్లాను దుర్భిక్ష నివారణ నిమిత్తం 50 లక్షల రూపాయలను కేటాయిస్తారు ఇందులో 25 లక్షల రూపాయలు సహాయ కార్యక్రమాలకు, మిగతా 15 లక్షల రూపాయలు తక్కావీ ఋణాలకు వినియోగిస్తారు.

శ్రీకాకుళం జిల్లా కలెక్టరు, జిల్లా పరిషత్ చైర్మన్, ఆ జిల్లాకు చెందిన శాసనసభ్యుల సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు ఈ విషయం ప్రకటించారు.

ఒరిస్సాకు బియ్యం సరఫరాపై మే 15 న ఢిల్లీలో చర్చలు

ఒరిస్సాకు బియ్యం సరఫరా చేసే విషయమై, మే 15 వ తేదీన ఢిల్లీలో ఎ.ఐ.సి.సి. సమావేశాల సమయంలో చర్చించనున్నట్టు ముఖ్యమంత్రి నే డిక్కడ చెప్పారు.

ఒరిస్సా ఆహార మంత్రి శ్రీ ఎం. పాణిగ్రాహితో చర్చలు జరిపిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ. బియ్యం సరఫరాలను అమోదించవలసివున్న కేంద్ర వాయకుల సమక్షంలోనే ఈ విషయమై ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీమతి నందిని సత్పథిలో చర్చిస్తామని ముఖ్యమంత్రి తెలియజేశారు.

హైదరాబాద్‌లో సభల నిషేధం

వారంరోజులు అమలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 29 — నేటి నుంచి వారంరోజులపాటు నగరంలో విప్లవ ధర్నాలు పోలీసు కమిషనరు జారీచేశారు.

ఈ ఉత్తర్వు ప్రకారం కర్ఫ్యూలు, ఇతర మరణాయుధాలతో తిరగడంగాని, అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులు జరపడంగాని చట్ట వ్యతిరేక చర్యగా అవుతుంది.

ప్రధాని ఎన్నిక కేసు

(1 వ పేజీ తరువాయి)

"వా స్నేహితులు నా పట్ల దయతోనే వ్యవహరిస్తున్నారు. వారు ఇప్పటివరకు "యూనాకి" ఇవ్వవలసినదాన్ని చెల్లిస్తూనే వున్నారు. కాని, ఇట్టి పరిస్థితి ఎల్లకాలం కొనసాగగలదని నేను భావించడాలేదు"

ఈ లేఖలో ఉపయోగించిన "అతికఠిన పరీక్ష" అన్న పదాలను ప్రస్తావిస్తూ ప్రజాధరణకు కాని అభ్యర్థి గెలవడమే తనకు పెట్టిన పరీక్షగా తట్టినెట్‌గవచ్చిన భావించాడు తప్ప మరేదు కాదనడానికి ఇవి ప్రబల నిదర్శనమని శ్రీ కాంతి భూషణ్ స్పష్టంచేశారు.

రాష్ట్రపతి ఎన్నిక వివాదంలో ప్రధాని సాక్ష్యం

రాష్ట్రపతి ఎన్నిక వివాదంలో శ్రీమతి గాంధి చెప్పిన సాక్ష్యాన్ని కూడా అమెరికా పరిశీలిస్తుంది. అమె మొదటిసారి శ్రీ నీలం సంజీవ రెడ్డిని అభ్యర్థిగా నామినేట్ చేశారని, కాని, అమె తర్వాత అంతరాత్మ ప్రబోధానికి అనుగుణంగా ఓటుచేయవలసిందిగా ఓటర్లను కోరారని శ్రీ కాంతిభూషణ్ పేర్కొన్నారు.

శ్రీ రెడ్డి అభ్యర్థిత్వంపై కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డులో జరిగిన తర్వాత, ఆయన నామినేషన్‌లు వేసిన తర్వాత అది ప్రజాస్వామ్యాన్ని విచ్ఛిన్నం చేయడానికి ఎన్నిన కుట్రలో భాగంగా తనకు తెలిసిన్నట్లు శ్రీమతి గాంధి చెప్పారని. అందువల్ల అంతరాత్మ ప్రబోధాన్ని అనుసరించి ఓటు చేయవలసిందిగా తాను సభ్యులను కోరానని కూడా అమె అన్నారని శ్రీ కాంతి భూషణ్ తెలియజేశారు.

స్పీకర్‌గా పనిచేసిన శ్రీ సంజీవరెడ్డి రాష్ట్రపతిగా ఎన్నుకొనడంవల్ల ప్రజాస్వామ్యం ఏ విధంగా నశించి కాగలదని శ్రీ కాంతిభూషణ్ ప్రశ్నించారు

శ్రీ రెడ్డి నామినేషన్‌ను తనకు తానుగా దాఖలు చేసిన తర్వాత అత్యంతాధికంగా ఓటు చేయాలని కోరడమంటే శ్రీ రెడ్డికి వ్యక్తిరేకంగా ఓటు చేయాలని అమె చెప్పడమే నని స్పష్టంగా అర్థమౌతున్నట్టు శ్రీ కాంతి భూషణ్ వాదించారు.

తమిళనాడు ఆంధ్రప్రదేశ్ మధ్య కొత్త బస్సు రూట్లు

ఒప్పందంపై మద్రాసులో సంతకాలు

మద్రాసు, ఏప్రిల్ 28— బస్సు సర్వీసుల విషయంపై తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య ఒప్పందంపై నే డిక్కడ సంతకాలు జరిగినవి

ఈ ఒప్పందం ప్రకారం తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లు నాలుగు అంతర్-రాష్ట్ర రూట్లలో బస్సులు నడుపుతాయి.

రెండు రాష్ట్రాల మధ్య ప్రస్తుతం ఎని మిదివేల కిలోమీటర్ల దూరానికి బస్సులు నడిపేందుకు అవగాహనవుంది. ఈ పరిమితిని పదివేల కిలోమీటర్లకు పెంచారు.

ఒప్పందంపై తమిళనాడు రవాణా మంత్రి శ్రీ రామచంద్రన్, ఆంధ్రప్రదేశ్ మంత్రి శ్రీ పొక్కా రావు సంతకాలు చేశారు.

రామేశ్వరం, తిరువణ్ణామలై, మహాబలిపురం లాంటి యాత్రాస్థలాలను అనుసంధించడానికి ఒప్పందం అవకాశం కల్పిస్తుంది.

జూన్ రెండవ వారం నుంచి ఒప్పందం అమలులోకి వస్తుందని శ్రీ రామచంద్రన్ విలేకరులతో అన్నారు.

కడప-మద్రాసు, నంద్యాల-మద్రాసు, తిరుపతి-రామేశ్వరం, తిరుపతి-తిరువణ్ణామలై రూట్లలో ఆంధ్రప్రదేశ్ బస్సులు నడుపుతుంది

మద్రాసు-నగరి (రత్నమిడుగు ఒకకొత్త రూట్, పొన్నేరిమీదుగా మరొక కొత్త రూట్) బెంగళూరు-తిరుపతి, మహాబలిపురం-తిరువన్నరి రూట్లను తమిళనాడు నిర్వహిస్తుంది.

మద్రాసు-శ్రీహరికోట రూట్‌లో రెండు రాష్ట్రాలు బస్సులు నడుపుతాయి.

అరెస్సీ జిల్లాలో రెండు గ్రామాలలో ఏప్రిల్ 21వ తేదీ రాత్రి పిడుగుపాటువలన ఇద్దరు దుర్మరణం చెందారు.

ప్రభుత్వ రంగ సంస్థల షేర్లు ప్రజలకు విక్రయించే యోచన

లోకసభలో పలువురు సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28— ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు పేర్లను ప్రజలకు విక్రయించాలన్న పరిశ్రమల మంత్రి శ్రీ టి ఎ. పాయి యోచనపట్ల నేడు లోకసభలో విన్నభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి

పరిశ్రమలు, సివిల్ సప్లయిల మంత్రిత్వ శాఖ ఎస్టిమేట్లపై జరిగిన చర్చ సందర్భంగా సి. పి. ఐ. సభ్యుడు శ్రీమతి రోజాబాండే ఈ ప్రతిపాదన తర్కించి గతిని వెనుకకు మరల్చగలదని పేర్కొనగా, శ్రీ పై. ఎస్. మహాజన్‌లో సహా పెక్కుమంది కాంగ్రెసు సభ్యులు ఈ ప్రయోగాన్ని తగినన్ని రక్షణలతో ప్రయత్నించి చూడవలసి వుంటుందని పేర్కొన్నారు.

కడపిన ఒకటి రెండేండ్లుగా ప్రభుత్వ రంగ సంస్థల నిర్వహణ దాదాపు వుంటూ వస్తూండడంవల్ల ఇలా మంచి సంస్థల్ని విక్రయించేసి, ఇవి ముందుముందు కొంగొత్త గెడ్డలు చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

చర్చ అసంపూర్తిగా జరిగింది.

కొత్త లైసెన్సింగ్ విధానంపై విమర్శ

